# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 162 సోమవారం 15 - 07 - 2024 పేజిలు : 08 వెల : 5



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


### 'కాటమయ్య రక్ష కిట్ల' పంపిణీలో

# సీఎం కీలక నిర్ణయాలు



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ పార్టీలో గౌడన్నలకు ఎన్నో పదవులిచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గీత కార్మికులతో సీఎం ఈరోజు (ఆదివారం) ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని లష్కర్‌గూడ తాటివనంలో సీఎం ఈత మొక్క నాటారు. రక్షణ కవచం పనితీరును సీఎం రేవంత్‌కు బుర్ర వెంకటేశం వివరించారు. గీతకార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గీత కార్మికులకు బీసీ కార్పొరేషన్ ద్వారా 'కాటమయ్య రక్ష కిట్ల' పంపిణీని సీఎం ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ ప్రసంగించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో తాటివనాలు తగ్గుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**రంగారెడ్డి జిల్లాలో కీలక ప్రాజెక్టులు..**

రోడ్ల పక్కన తాటిచెట్లు నాటాలనే నిబంధన విధిస్తామని చెప్పారు. గౌడన్నలు పౌరుషానికి, పోరాటానికి ప్రతీకలని కొనియాడారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్నో కీలక ప్రాజెక్టులు తేవటంలో దేవేందర్‌గౌడ్ కీలకపాత్ర పోషించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య, వైద్యం.. అందించాలనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. పేదల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు తెచ్చామని ఉద్ఘాటించారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

**తాటి, ఈత చెట్లు పెంచుతాం..**

ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచుతామని అన్నారు. ప్రాజెక్టుల దగ్గర, కాలువల పక్కన తాటి, ఈత వనాలు పెంపకం చేపట్టినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో రంగారెడ్డి జిల్లాలో భూముల విలువ పెరిగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, రంగారెడ్డి జిల్లాలో భూములకు విలువ పెరింగిందని

2 లో

# డీఎస్సీ రద్దు కుదరదు..

## డిప్యూటీ సీఎం కీలక విజ్ఞప్తి



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కెసిఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగ , యువతీ యువకులకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తెచ్చుకుంది ఉద్యోగాలకోసమని తెలిపారు. అనేక ఉద్యమాలు, విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. అందుకే తమ ప్రభుత్వం ఉద్యోగాలపై దృష్టి పెట్టి 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు.విద్యా వ్యవస్థ బలోపేతం, పేద విద్యార్థులకు మంచి విద్యా నందించాలని డీఎస్సీ ప్రకటించామని తెలిపారు. ఆదివారం గాంధీభవన్‌లో భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. పదేళ్ల డీఎస్సీని ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ విడుదల చేసి ఓట్లకోసం తాపత్రయ పడ్డారని విమర్శించారు. 5వేల నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించకపోవడంతో తమ ప్రభుత్వం రాగానే 11వేలకు పైగా పోస్టులతో

2 లో

### సుప్రీం కోర్టును

# ఆశ్రయించిన కేసీఆర్... ఎందుకంటే..?




హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలని గతంలో కేసీఆర్ దాఖలు చేసిన

2 లో

### కిడ్నాపర్ల నుంచి ఎమ్మార్పీఎస్ నేత

# నరేందర్‌ను కాపాడిన పోలీసులు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేందర్‌ను కిడ్నాపర్ల చెర నుంచి ఎట్టకేలకు రాజేంద్రనగర్ పోలీసులు కాపాడారు. మూడ్రోజుల క్రితం బాధితుడు నరేందర్‌ను కిడ్నాప్ చేసిన ల్యాండ్ మాఫియా రెండ్రోజులుగా శంషాబాద్‌లోని మీర్స్ బ్రదర్స్ ఫామ్ హౌస్‌లో బంధించి చిత్రహింసలకు గురిచేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. మొత్తం ఏడుగురు కిడ్నాపర్లలో నలుగురిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. బాధితుణ్ని ఫామ్ హౌస్ కిచెన్ రూమ్‌లో పెట్టి 20కుక్కల్ని వదిలిపెట్టి తీవ్రంగా హింసించారని డీసీపీ చెప్పారు. ఆ ఫామ్ హౌస్ సైతం అక్రమంగా నిర్మించినట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

ఫామ్ హౌస్‌లో వివిధ రకాల జాతుల కుక్కలు, గుర్రాలు, పొట్టేళ్లను నిర్వాహకులు బంధించినట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. వీటన్నింటినీ పశుసంవర్ధక శాఖ అధికారులకు అప్పగిస్తామని ఆయన చెప్పుకొచ్చారు. అన్ని వివరాలు

2 లో

### హైదరాబాద్ నగరాన్ని

# ముంచెత్తుతున్న వర్షం

## లోతట్టు ప్రాంతాలు జలమయం



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. చింతల్, సుచిత్ర, బాలానగర్, ఐడీపీఎల్, జీడిమెట్ల, సికింద్రాబాద్, బేగంపేట్ బోయిన్పల్లి, ప్యారడైజ్, చిలకలగూడ, ప్యాట్నీ, మారేడుపల్లి, అడ్డగుట్ట సహా పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. రోడ్లపై పెద్దఎత్తున వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, ప్రజలు

2 లో

### ఎమ్మెల్యేలను చేర్చుకునే

# శ్రద్ధ నిరుద్యోగులపై పెట్టాలి

## ఎంపీ రఘునందన్ రావు




సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకొక పక్క పార్టీ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతూ కాంగ్రెస్‌లో చేర్చుకోవడం దారుణమంటూ మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సీఎం హోదాలో ఉంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కండువాలు కప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వేరే పార్టీల ఎమ్మెల్యేలను వెంటాడుతూ పార్టీలో చేర్చుకునే శ్రద్ధ.. విద్యార్థులు, ఉద్యోగ నియామకాలు, రైతు భరోసా పంపిణీపై పెట్టాలని ఎంపీ హితబోధ చేశారు. రాజకీయ చదరంగంలో పడి సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో నంబర్-2గా చెప్పుకునే ఓ

2 లో

# రాజకీయాల్లో అలా ఉండటం చాలా అరుదు

## హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు



సిద్దిపేట జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాకుంటే సిద్దిపేట ఇంత అభివృద్ధి జరిగేది కాదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండవెల్లి గ్రామంలో ఈరోజు (ఆదివారం) మాజీ ఎంపీపీ సరస్వతి విగ్రహాన్ని హరీశ్‌రావు ఆవిష్కరించారు. అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు."సరస్వతి అక్క మన మధ్య లేకపోవడం, కేన్సర్ వచ్చి చనిపోవడం బాధాకరం. 23 సంవత్సరాల ప్రజా జీవితంలో ఆమె ఉన్నారు. లీడర్ల రాజకీయాల్లోకి వచ్చి డబ్బులు సంపాదిస్తారని అంతా అనుకుంటారు.. 2021లో తెలంగాణ ఉద్యమంలో సరస్వతి గెలిచారు. మనుషులు ఎప్పుడు శాశ్వతం కాదు.. పుట్టినవారు గిట్టక మానదు. మనం చేసిన మంచి పనులే ప్రజల్లో ఉంటాయి. మూడు మండలాల ఎంపీపీలు ఆ రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మద్దతిచ్చారు. ఆ రోజుల్లో పార్టీలు మారాలని ఒత్తిడి చేసిన కేసీఆర్ కోసం వారు పార్టీలు మారలేదు. కేసీఆర్ అడుగు జాడల్లో సరస్వతి నడిచారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
సోమవారం 15 -07- 2024



# సంపాదకీయం

## జనసేన.లిస్ట్... .. తమ్ముళ్ళ ఆక్రోశం

కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సీనియర్ నేత మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం లో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పసుపు బిళ్ళ తగిలించుకుని ఆఫీసులకు వెళ్ళండి ఎవరు పనిచేయరో చూస్తామని ఒక హెచ్చరిక లాంటి ప్రకటన ఇచ్చిన సంగతి తెలిసిందే. దాని మీద పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అయితే అచ్చెన్నాయుడు మాటలకే అది పరిమితం అయిందా లేక ఆచరణకు వచ్చిందా అన్నది తెలియదు కానీ విజయనగరం జిల్లాలో మాత్రం జనసేన ఎమ్మెల్యే చేతలలో అది చేసి చూపిస్తున్నారు అని అంటున్నారు. నెల్లిమర్లకు చెందిన జనసేన మహిళా ఎమ్మెల్యే లోకం మాధవి అయితే ఏకంగా ఒక లిస్ట్ నే అధికారులకు పంపించారు అని అంటున్నారు. వివిధ రకాలైన పనుల మీద మీ దగ్గరకు మా వాళ్లొస్తారు అలా వచ్చిన వారి పనిని తప్పనిసరిగా చేసి పెట్టండి అని ఎమ్మెల్యే లోకం నాగమాధవి మండల స్థాయి అధికారుల చేతికి జనసేన నాయకుల పేర్లతో కూడిన జాబితాను ఇచ్చి ఆదేశించినట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. అంతే కాదు తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఒక జనసేన నాయకుడుని ఎంపిక చేసి ఆయన పేరును తహశీల్దార్, ఎంపిడిఒ, ఎస్ఐ ఇతర అధికారులకు జాబితా రూపంలో పంపించారని అంటున్నారు అలా ఆ జాబితాలో ఉన్న వారు వస్తేనే అనుకూలంగా పనిచేయాలని వారు కాకుండా మిగిలిన వారొస్తే అసలు ఏ మాత్రం పట్టించుకోవద్దని ఎమ్మెల్యే చాలా స్పష్టంగా చెప్పినట్లుగా ప్రచారం సాగుతోంది. దీంతో తెలుగుదేశం నాయకులు మండిపడుతున్నారని అంటున్నారు. తాము నెల్లిమర్ల ఎమ్మెల్యే గెలుపు కోసం పనిచేసామని కూటమి తరఫున అభ్యర్థిగానే చూసి గెలిపించామని అంటున్నారు. తీరా గెలిచిన తరువాత తన సొంత పార్టీ వారికే తప్ప ఎవరికీ ప్రాధాన్యత ఇవ్వకుండా చేయడమేంటి అని ఫైర్ అవుతున్నారని అంటున్నారు. అంతే కాదు ఎమ్మెల్యే గెలిచిన తరువాత జనసేన నేతలకే ప్రయారిటీ ఇస్తున్నారని టీడీపీ వారిని ఏ సమావేశాలకూ పిలవడం లేదని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ముందు తమ్ముళ్లు చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు అని అంటున్నారు. నెల్లిమర్లలో టీడీపీకి గట్టి పట్టు ఉన్నా జన్సేన విజయం కోసం కృషి చేశామని అయినా తమను చిన్న చూపు చూడడం తగునా అని వాపోతున్నారుట. . మరో వైపు చూస్తే జనసేనలోనూ ఈ జాబితా కలకలం రేపుతోంది అని అంటున్నారు. అందులో తమ పేర్లు లేవని మిగిలిన నాయకులు అంతా ఆందోళన చెందుతున్నారని అంటున్నారు. పార్టీలో మొదటి నుంచి ఉన్న వారికి తగిన న్యాయం చేయాలని ఆ పార్టీలోనూ అంటున్నారుట. మొత్తానికి ఈ జాబితా ఏంటో కానీ నెల్లిమర్లలో అత్యధిక మెజారిటీతో గెలిచిన కూటమిలో ఆదిలోనే విభేదాలు మొదలవుతున్నాయని అంటున్నారు.

## సమన్వయ వ్యూహ కర్తగా వ్యవహరించిన సీతారాం

రాజేంద్రనగర్,**తెలంగాణ ముచ్చట్లు** : రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సమయంలో ప్రణాళిక మరియు సమన్వయ వ్యూహ కర్తగా వ్యవహరించిన సీతారాం ధూళిపాళ కు కే.టీ.ఆర్ యొక్క పిలుపు మేరకు అందుబాటులో ఉన్న మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు కుంబగల్ల ధనరాజ్, మణికొండ వార్డ్ కౌన్సిలర్ వసంత్ రావ్ చౌహాన్, ఆలస్యం నవీన్ కుమార్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సయ్యద్ ఆరిఫ్ మొహమ్మద్, సంఘం శ్రీకాంత్, రామ సుబ్బారెడ్డి, ఉపేంద్రనాథ్ రెడ్డిలతో కలిసి వెళ్ళడం జరిగినదని, తదుపరి పార్టీ మనుగడ మరియు పురోగతిని దృష్టిలో ఉంచుకుని మణికొండలో పార్టీ నాయకులతో కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తే అందుకు తాను తప్పకుండా వస్తానని కార్య కర్తలను ఉత్తేజ పరుస్తూ మార్గదర్శనం చేస్తానని చెప్పడం జరిగినదన్నారు.

## కిడ్నాపర్ల నుంచి ఎమ్మార్పీఎస్ నేత నరేందర్‌ను కాపాడిన పోలీసులు

సేకరిస్తున్నామని, భూ యజమానికి కూడా తెలియకుండా అక్రమంగా ఫామ్ హౌస్ నిర్మించారని చెప్పారు. స్థలం వివాదం కోర్టులో నడుస్తుండగా ఇంజక్షన్ ఆర్డర్ నకిలీ పత్రాన్ని పొంది కిడ్నాపర్లు మీర్స్ బ్రదర్స్ ఫార్మ్ హౌస్ నిర్మించారని డీసీపీ శ్రీనివాస్ వివరించారు. ల్యాండ్ యజమాని ఫిర్యాదు మేరకు మరో కేసు వారిపై నమోదు చేస్తామని డీసీపీ చెప్పారు.

**అసలేందుకు కిడ్నాప్ చేశారంటే..**

గండిపేటలో ఓ వైద్యురాలికి చెందిన 2,000గజాల భూమిని గత కొద్దిరోజుల క్రితం ల్యాండ్ మాఫియా కబ్జా చేసింది. దీని విలువ సుమారు రూ.20కోట్లు ఉంటుంది. వైద్యురాలి సంతకాని ఫోర్జరీ చేసిన ఆ గ్యాంగ్ సభ్యులు.. ఏపీకి చెందిన వ్యక్తికి రూ.3కోట్లకు దాన్ని అమ్మేశారు. మూడ్రోజుల క్రితం స్థలం కొనుగోలు చేసిన వ్యక్తి.. ఎమ్మార్పీఎస్ నేత నరేందర్, మరొక వ్యక్తిని సంప్రదించి స్థలంలోని పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న మరో ల్యాండ్ మాఫియా గ్యాంగ్ నరేందర్‌ను కిడ్నాప్ చేసి శంషాబాద్‌కు తీసుకెళ్లారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. రెండ్రోజులుగా శంషాబాద్‌లోని మీర్స్ బ్రదర్స్ ఫామ్ హౌస్‌లో బాధితుణ్ని నిర్బంధించి చిత్రహింసలు పెడుతున్నట్లు నార్సింగి పోలీసులు నిన్న(శనివారం) గుర్తించారు. ఫామ్ హౌస్‌పై దాడి చేసిన పోలీసులు బాధితుణ్ని కాపాడారు. కుక్కలను సైతం కాపలాగా పెట్టి నరేందర్ హింసించినట్లు గుర్తించారు. నలుగురిని అదుపులోకి తీసుకోగా.. మరో ముగ్గురు తప్పించుకున్నారు. తప్పించుకున్న వారి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

## డీఎస్సీ రద్దు కుదరదు..

నోటిఫికేషన్ ఇచ్చామని గుర్తుచేశారు.16వేల టీచర్ పోస్టులుఖాళీగా ఉన్నట్టు గుర్తించామని, 19,718 టీచర్ల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టామని వివరించారు. ఇప్పటికే అభ్యర్థులు హాల్ టికెట్లు 2లక్షల 500కు పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం 2లక్షల 79వేలమంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కొంతమంది పోస్ట్‌పోన్ చేయమని ధర్నాలు చేస్తున్నారని అలా చేయడం తగదని దీనివల్ల అభ్యర్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రాగానే గ్రూప్ 1పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహించి రిజల్ట్ ప్రకటించామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువకులు నష్టపోయిన విషయాన్ని గుర్తించామని అన్నారు.గ్రూప్ 2 కూడా గత ప్రభుత్వం మూడు సార్లు పోస్ట్ ఫోన్ చేసిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం మళ్లీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. గ్రూప్ 3 కూడా నిర్వహించలేకపోతే మళ్లీ తాము షెడ్యూల్ చేశామని అన్నారు. ఇవన్నీ నిరుద్యోగులకు నష్టం కలగొద్దని తమ ప్రయత్నమని వివరించారు. ఇవి కాక వివిధ శాఖల్లో పోస్టులు 13321 టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నామని తెలిపారు. డీఎస్సీని కూడా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు.త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. అందరూ మంచిగా ప్రిపేరై ఉద్యోగాలు సాధించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేలను చేర్చుకునే శ్రద్ధ నిరుద్యోగులపై పెట్టాలి


మంత్రి.. బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చమని చెప్పే వరకూ చేరికలు కొనసాగుతాయని మాట్లాడడం హాస్యాస్పదం ఉందని రఘునందన్ రావు అన్నారు.రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రి అయితే మీ అధినేత రాహుల్ గాంధీ చేతిలోని రాజ్యాంగం పుస్తకాన్ని మీ సెక్రటరీలతో చదివించుకోవాలని ఎంపీ హితబోధ చేశారు. అనంతరం ఆయన సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. దేశంలోని 736జిల్లాల్లో 550పై చిలుకు జిల్లా కార్యాలయాలను బీజేపీ నిర్మించినట్లు రఘునందన్ రావు చెప్పుకొచ్చారు. త్వరలోనే కేంద్ర మంత్రి జేపీ నడ్డా చేతులమీదుగా సిద్ధిపేట కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. పార్టీ సంస్థగత నిర్మాణం కోసం కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిర్మించిన బీజేపీ కార్యాలయాల ద్వారా డా.బీఆర్ అంబేద్కర్ కలలు కన్న ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని ఎంపీ రఘునందన్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ నగరాన్ని ముంచెత్తుతున్న వర్షం

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో అధికారులు విద్యుత్ సరఫరా సైతం నిలిపివేశారు. హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జోనల్ కమిషనర్లు, ఈవీడీఎం టీమ్‌లతో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాళాల వద్ద ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని వారిని ఆదేశించారు. ఈదురు గాలులకు చెట్లు విరిగే ప్రమాదం ఉన్నందున ఈవీడీఎం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. భారీ వర్షం పడుతున్న నేపథ్యంలో అత్యవసరం అయితేనే ప్రజలు బయటకు రావాలని ఆమ్రపాలి కోరారు. డీఆర్ఎఫ్ బృందాలు సైతం రంగంలోకి దిగాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనవసరంగా ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రావద్దని జీహెచ్ఎంసీ సిబ్బంది ప్రజలకి హెచ్చరికలు జారీ చేశారు.

## సుప్రీం కోర్టును ఆశ్రయించిన కేసీఆర్...

పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో గులాబీ బాస్ సవాల్ చేశారు. రేపు సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం ముందు ఈ కేసు విచారణ జరగనున్నది. కాగా ఈ కేసుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.కాగా.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్ కేసీఆర్‌కు రెండు సార్లు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. తనను విచారణకు పిలవకూడదంటూ కేసీఆర్ తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. అయితే గులాబీ బాస్‌కు న్యాయస్థానంలో చుక్కెదురైంది. కేసీఆర్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### - మానవత్వం చాటిన బాల్య మిత్రులు

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి 2009 బ్యాచ్ తోటి మిత్రులతో చదువుకున్నా పెద్దమందడి గ్రామానికి చెందిన రాఘవేందర్ గత ఆరు నెలల క్రితం అకస్మికంగా మృతి చెందాడు. స్నేహితుడు మరణించడంతో తోటి స్నేహితులు అందరూ కలిసి రాఘవేందర్ కుటుంబానికి తమ వంతుగా 60,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తోటి స్నేహితుడు లేకపోయినా వారి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటిన బాల్య మిత్రులు. పిల్లల చదువుల కొరకు ఉపయోగించుకోవాలని మిత్రులు సూచిస్తూ ఎప్పుడు కూడా తమ స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇస్తున్నామని తోటి మిత్రులు తెలియజేశారు.

## 'కాటమయ్య రక్ష కిట్ల' పంపిణీలో సీఎం కీలక నిర్ణయాలు

చెప్పారు. హయత్ నగర్ వరకు త్వరలోనే మెట్రో రైలు విస్తరిస్తున్నట్లు తెలిపారు. హయత్‌నగర్‌లో మెట్రో ఎక్కితే నేరుగా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకునేలా ప్లాన్ రూపొందిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

**కేసీఆర్ ప్రభుత్వంలో రూ.8లక్షల కోట్ల అప్పులు**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళికలు చూసి ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కూడా ముందుకు వస్తున్నారని చెప్పారు. అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని, మంచిచేసే ప్రభుత్వానికి అండగా ఉండటానికి తమతో చేయి కలుపుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారికి తగిన బుద్ధి చెబుతున్నారని హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.8లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.70వేల కోట్లు చెల్లించాల్సి వస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**గౌడన్నలు పౌరుషానికి, పోరాటానికి మారుపేరు**

"ఆనాడు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని గౌడన్నలు ఎంతో ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బలహీనవర్గాల గౌరవం పెరుగుతుందని గౌడన్నలు ప్రచారం చేశారు. పౌరుషానికి, పోరాటానికి మారుపేరు గౌడన్నలు. కులవృత్తులకు చేయూత అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎవరెస్టు ఎక్కిన వారి అనుభవం గౌడన్నల రక్షణకు ఉపయోగపడింది. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తోంది. వైఎస్సార్ హయాంలో బలహీన వర్గాల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు చేపట్టేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. రాష్ట్రంలో వనమహోత్సవంలో భాగంగా తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకి సూచిస్తున్నా . చెరువు గట్లపై కూడా చెట్లు నాటలా ఇరిగేషన్ విభాగంతో మాట్లాడాలి" అని మంత్రి శ్రీధర్ బాబుకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

**రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి..**

"రహదారులు, చెరువుగట్లు, కాలువగట్ల వద్ద తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటాం. గౌడన్నల కులవృత్తిని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. కులవృత్తులపై ఆధారపడిన సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ పిల్లలను ఉన్నత చదువులు చదివించండి.. వాళ్లను ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దండి. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో వారు భాగస్వాములు కావాలి. చట్టాలు రూపొందించే స్థాయికి మీ పిల్లలు ఎదగాలి. బలహీన వర్గాలు పాలకులుగా మారాలంటే ఏకైక మార్గం చదువు మాత్రమే. త్వరలోనే హయత్ నగర్‌కు మెట్రో రాబోతుంది. ఇందుకు సంబంధించి అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి. ఫార్మా కంపెనీల కోసం సేకరించిన భూమిలో వివిధ యూనివర్సిటీలను, మెడికల్ టూరిజం, పరిశ్రమల ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**బీఆర్ఎస్ హయాంలో డ్రగ్స్, గంజాయి**

"న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా మహేశ్వరంలో ఒక అద్భుతమైన నగరం నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఊటీ కంటే అద్భుతమైన రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీకి అణువుగా మార్చబోతున్నాం. రంగారెడ్డి జిల్లాకు మహర్దశ రాబోతోంది. ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక కేంద్రంగా రంగారెడ్డి జిల్లాను తీర్చిదిద్దుతాం. ఓడిపోయి ఫామ్ హౌస్‌లో ఉన్నోళ్లను నేను అడుగుతున్నా. ఔటర్ రింగ్ రోడ్, ఫార్మా ఇండస్ట్రీ, అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ తెచ్చింది కాంగ్రెస్ కాదా? మీరేం తెచ్చారు... డ్రగ్స్, గంజాయి తప్ప. కాంగ్రెస్ పని అయిపోయింది అన్నవాళు ... ఇప్పుడు వాళ్ల వైపు ఎంతమంది ఉన్నారని లెక్కపెట్టుకునే పరిస్థితి. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు మద్దతుగా బీఆరెస్ ఎమ్మెల్యేలు వస్తున్నారు. మీరు ప్రభుత్వాన్ని పడగొడతామంటే.. ప్రభుత్వాన్ని నిలబెట్టాలని వాళ్లు మద్దతుగా వస్తున్నారు. పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. గత బీఆరెస్ పాలకులు తెలంగాణను అప్పులకుప్పగా మార్చారు. మేం ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# ఏరా చెల్లెమ్మా.. ఎలా ఉన్నారు..?

## – మహిళా కూలీలకు పొంగులేటి ఆప్యాయ పలకరింపు

## – ఎంవీ. పాలెం వద్ద కాన్వాయ్ ఆపి మాటా మంతి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** " ఏరా చెల్లెమ్మా.. ఎలా ఉన్నారు. పైరు బాగుంది. కలుపు తీస్తున్నారా..?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలం ఎంవీ. పాలెం గ్రామం సమీపంలో మహిళా రైతు కూలీలతో ఇలా మాట్లాడారు. ఆరెంపులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తనగంపాడు వెళుతూ.. ఇలా రోడ్డు వెంట ఓ పత్తి చేను వద్ద ఆగారు. అక్కడ పనిచేస్తున్న మహిళా కూలీలతో మాట్లాడుతూ.. సాగు ఎలా ఉంది..? సొంత భూమి నా..? కౌలుకు చేస్తున్నారా అంటూ.. ఆరా తీశారు. పిల్లలు ఏం చేస్తున్నారు.. బాగా చదివించండి.. మన ప్రభుత్వంలో అందర్నీ ఆదుకుంటాం.. అంటూ ఆప్యాయంగా భరోసా ఇచ్చారు. సాక్షాత్తూ మంత్రినే తమ వద్దకు వచ్చి ఇలా మాట్లాడటం తో.. ఆ మహిళలు ఎంతో ఆనందించారు.



# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## -మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబటి సుబ్బారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అంబటి ఈశ్వర్ ఆధ్వర్యంలో అక్కడి వృద్ధులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా దయాకర్ రెడ్డి హాజరయ్యారు. టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలతో పాటు నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెంది, అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు. కావున వాటిని తొలగించడంతో పాటు ఇంటి పరిశర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ, వైద్యశాఖలు నిత్యం గ్రామాల్లో పర్యటించి, ప్రజలను చైతన్య పరచడంతో పాటు వారి సేవలను అందించాలని సూచించారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన తండ్రి,కుమారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్లపూడి వెంకటేశ్వర్లు, సప్పిడి ప్రభాకర్, పోతుల ప్రసాద్, సలవది రాజేష్, గొడ్డుగొర్ల గురవయ్య, షేక్ నాగులమీరా, అంబటి ఉపేందర్, షేక్ చాంద్ పాషా, షేక్ మస్తాన్, షేక్ ఠాగూర్, గుంలేటి నాగరాజు, గుడిబండ్ల సతీష్, గొడ్డుగొర్ల రమణయ్య, ఐతగాని ప్రవీణ్, అబ్బూరి సుదీర్, సిరిపురపు గోపి, కందుల పవన్, కామ భాస్కర్, కొప్పుల నవీన్, బొందల సాయి, సురేష్, జ్ఞానేష్, జీవన్, చంటి, గోపి, తూమాటి త్రినాథ్, బోల్లెద్దు రాము, కోట రాంప్రసాద్, కందుల సాయి, గుత్తికొండ రవి, పవన్, ఠాగూర్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో మెహందీ వేడుకలు






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** స్థానిక వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞా పాఠశాలలో శనివారం నాడు మెహందీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మెహందీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె నీలిమ మాట్లాడుతూ ఆషాడమాసంలో తల్లులు తమ పిల్లలకు గోరింటాకు పెట్టి మురిసిపోతుంటారని అయితే ఇది కేవలం అందంగా కనిపించేందుకు మాత్రమే కాదని గోరింటాకు వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. మన వాతావరణం ప్రకారం ఆషాడంలో వర్షాలు పడుతుంటాయని దీనితో వాతావరణమంతా చల్లగా మారుతుందని అందువల్ల సూక్ష్మ క్రీములు పెరిగి వివిధ రోగాలు వ్యాపిస్తాయని, ఈ వర్షాల వల్ల ఒంట్లో వేడి అలానే ఉంటుందని బయట వాతావరణానికి సమానంగా మన శరీరం మారదు కాబట్టి దానితో సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేశారు. గోరింటాకుకు వేడిని తగ్గించే గుణం ఉంటుందని అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంచే రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందని వివరించారు. గోరింటాకు మన శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్స్ ఆర్ వి నాగేంద్ర కుమార్, కే నీలిమ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ దీప్తి మరియు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

## - గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా.. మేం రోగులను ఆదుకుంటున్నాం

## - ఎల్ఓసిల ద్వారా 120మందికి పైగా రూ.కోటి వరకు అందజేత

## - తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## - కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో 132 మందికి రూ.32.66లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. మన ప్రభుత్వం వచ్చాక .. పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన 120 మందికి పైగా అనారోగ్య బాధితులకు ఎల్ వోసీల ద్వారా రూ. కోటికి పైగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో..: కాంగ్రెస్ మండలాధ్యకులు కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం శ్రీను, మట్టే గురవయ్య, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు తమ్మినేని నవీన్, బజ్జూరి వెంకట రెడ్డి, మదాసు ఉపేందర్, హాఫీజుద్దీన్, మద్ది మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, భీష్మాచారి, పెండ్ర అంజయ్య, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మీకు అండగా నేనుంటా

## -తుమ్మల యుగంధర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** మున్నేరు నది పరివాహక ప్రాంత పర్యటనకు విచ్చేసిన ఖమ్మం నియోజకవర్గ ముద్దుబిడ్డ నవ యువ నాయకుడు తుమ్మల యుగేందర్ ని అక్కడి ప్రజలు కలిసి తమ యొక్క సాధక బాధకాలను వివరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కరకట్ట నిర్మాణ పనులను వివరించిన ప్రజలకు మీకు ఏ ఇబ్బంది రాకుండా అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో, ప్రజలందరికీ మంచి చేసే కార్యక్రమం చేపడతామని ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా పనులు జరుగుతాయని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన వందలాదిమంది ప్రజలు యుగేందర్ ని ఉద్దేశించి అచ్చం మీ నాన్నగారు లాగానే పనిచేస్తున్నారు ఆయన ఎలాగైతే పేద బడుగు బలహీన వర్గాల వైపు నిలబడ్డారు ఈ జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. మీరు కూడా అదే బాటలో పయనిస్తున్నారని మీరు చల్లగా నిండు నూరేళ్లు జీవించాలని దీవించారు.

# వీడిన హరియాతండా రోడ్డుప్రమాదం కేసు మిస్టరీ..



**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :** రఘునాథపాలెం మండలం హరియాతండా వద్ద మృతిచెందిన ముగ్గురి అనుమానాస్పద కేసును పోలీసులు ఛేదించారు. మే 28న జరిగిన రోడ్డుప్రమాదంపై మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నారని డాక్టర్ ప్రవీణ్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లలను చంపి రోడ్డుప్రమాదంగా చిత్రీకరించాడని విచారణలో తేల్చారు. కేసుకు సంబంధించిన వివరాలను ఏసీపీ రమణమూర్తి వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ.." రఘునాథపాలెం హరియాతండా వద్ద ముగ్గురి అనుమానాస్పద మృతి కేసు విచారణలో డాక్టర్ ప్రవీణ్‌ను నిందితుడిగా గుర్తించాం. వివాహేతర సంబంధం కోసం ప్రవీణ్ తన భార్య, ఇద్దరు పిల్లలను హత్య చేసినట్లు విచారణలో తేలింది. ముందుగా భార్యకు మత్తు ఇంజెక్షన్ ఇచ్చి ఆ తర్వాత ఇద్దరు పిల్లలను ఊపిరి ఆడకుండా చేసి చంపేశాడు. అనంతరం దాన్ని కారు ప్రమాదంగా చిత్రీకరించాడు. ప్రమాదానికి గురైన కారులో అనస్థీషియా ఇంజెక్షన్‌ను గుర్తించాం. దాని ఆధారంగానే కేసును ఛేదించాం. మత్తు ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత ఎంతసేపటికి చనిపోతారు, చనిపోయిన తర్వాత ఎంతసేపు ఆ మందు ప్రభావం శరీరంపై ఉంటుందనే విషయాలను సైతం నిందితుడు గూగుల్‌లో వెతికాడు. హైదరాబాద్‌లోని జర్మన్ టైన్ అనే ప్రైవేటు ఆస్పత్రిలో ప్రవీణ్ పనిచేస్తున్నాడు. అదే ఆస్పత్రిలో పని చేసే నర్సుతో అతనికి వివాహేతర సంబంధం ఏర్పడింది. వారి బంధానికి అడ్డుగా ఉన్న భార్య కుమారి, పిల్లలను చంపేందుకు నిందితుడు నిర్ణయించుకున్నాడు. పథకం ప్రకారం చంపేసి రోడ్డుప్రమాదంగా చిత్రీకరించాడు. హరియాతండా వద్ద ప్రమాదం జరిగినట్లు అతడే భార్య తరఫు బంధువులకు సమాచారం ఇచ్చాడు. ప్రమాదం కారణంగానే ముగ్గురు మృతిచెందారని ప్రవీణ్ చెప్పినప్పటికీ వారి ఒంటిపై ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో మృతుల బంధువులు అనుమానంతో ఆందోళన చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. విచారణలో ప్రవీణే వారిని హత్య చేసినట్లు తేలింది. దీనిపై నిందితుడితోపాటు నర్సుపైనా కేసు నమోదు చేశాం" అని తెలిపారు.

# స్నేహ మేరా శాశ్వితం...

## - మరణించిన క్లాస్ మెట్ కుటుంబానికి స్నేహితుల ఆసరా..
## - 50వేలు సహాయం అందించి అండగా నిలిచిన 1998-99 అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** స్నేహానికి మిన్నా లోకాన లేదురా...! ఆ స్నేహమే నీ ఆస్తి రా.. నీ గౌరవం నిలిపేనురా..! కడదాక నీడలాగా నిను విడిపోదు రా..! స్నేహమేరా శాశ్వతం అని బాలసుబ్రమణ్యం పాడిన పాటకు నిలువుటద్దం ఈ స్నేహితులు. 5వ తరగతి (1993) నుండి 10వ తరగతి (1999) వరకు అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఆటలు, పాటలు, చదువులోనూ కలసి జీవించిన ఈ స్నేహితులు సంతోషములోనూ, ఆపదలోనూ కలిసి రావడం గర్వ కారణం. ఎక్కడ ఉన్నా.. ఎలా ఉన్నా.. సంతోషంలో కలవడం, ఆపద స్నేహితున్ని ఆదుకోవడం వీరి ప్రత్యేకత. కూసుమంచి మండల్ జెక్కెపల్లి గ్రామానికి చెందిన 10వ తరగతి క్లాస్ మెంట్ దారా రమేష్ జూలై 3న చనిపోవడం వారిని కలచివేసింది. 10వ తరగతి పూర్తి చేసి 24 సంవత్సరాలు అవుతున్నా వారి స్నేహం మాత్రం అలానే ఉంది. స్వేరోస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల బాలరాజు ఆధ్వర్యంలో క్లాస్ మెట్స్ సహకారంతో 50వేలు సేకరించి దశ దిన కర్మరోజు జూలై 13న దారా రమేష్ భార్యా పిల్లలకు అందజేసి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. బంధువుల కంటే ఎక్కువ సహకారం అందించిన దారా రమేష్ 10వ తరగతి స్నేహితులను జెక్కేపల్లి గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుడితేటి రాము (హెడ్ కానిస్టేబుల్), తోళ్ల సూరిబాబు (కానిస్టేబుల్), వడిత్యా నాగేశ్వరావు (అగ్రికల్చర్ ఏవో), కామళ్ల బాబురావు (జర్నలిస్ట్), దళిత విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు తడికమల్ల అర్జున్ రావు, దంతాలపల్లి సర్పంచ్ రవీందర్, జెట్టి రామకృష్ణ, శ్యామ్, రమేష్, ఉపేందర్, నీలమ్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# సంస్కృతికి ప్రతీక బోనాలు..

## - సబ్బండ వర్గాలకు సమ ప్రాధాన్యత..
## - 68 అమ్మవారి దేవాలయలకు రూ.20.06 లక్షల విలువైన చెక్కులు పంపిణీ..
## - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,,తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ ప్రతీక బోనాలు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. బోనాల పండుగను పురస్కరించుకుని దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 68 అమ్మవారి దేవాలయలకు బోనాల ఏర్పాట్ల కోసం రూ.20.06 లక్షల విలువైన చెక్కులను ఎస్ఎఫ్ సి చైర్మన్ రాజయ్యతో కలిసి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతిలో భాగమైన బోనాల పండుగలను ప్రతిబస్తీ,కాలనీల్లో ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు.ప్రభుత్వం బోనాల పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగందన్నారు.బోనాల పండుగ సందర్భంగా ఆలయాలవద్ద ఏర్పాట్ల కోసం ప్రత్యేకంగా నిధులు అందజేస్తోందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం పండుగలకు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు.బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తూ సహకరిస్తుంద న్నారు.బోనాల పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.రాజేంద్రనగర్ వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశంతో ప్రతిగుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశానన్నారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వసతుల కలిపిస్తూ ప్రశాంత వాతావరణంలో కలిపించాలన్నారు.





# అల్వాలలో ఘనంగా మహంకాళి బోనాలు

**కేశంపేట్, తెలంగాణ ముచ్చట్లు :** కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలో సెల్వోజీ బంగారి శ్రీశైలం,పెద్ద కురువ దన్నె లచ్చయ్యల ఆధ్వర్యంలో ఆదివారం మహంకాళి బోనాల కార్యక్రమానికి చాలా ఘనంగా నిర్వహించారు.కుల బంధువుల సమక్షంలో నిర్వహించిన ఈబోనాల పండుగలో మహిళలు నూతన వస్త్రాలను అలంకరించి బోనాలను నెత్తిన పెట్టి డోలు,డప్పు వాయిద్యాలతో గ్రామ ముఖ్య వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి మహంకాళి అమ్మవారికి ముక్కులు అప్పజెప్పారు.ఈసంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి,పంటలు బాగా పండి మా పిల్లాపాపలు చల్లగా ఉండేల చూడమని అమ్మవారిని వేడుకున్నారు.శివసత్తులు,ఒగ్గు వారు చేసిన నృత్యాలు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో తిలకించారు.ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అప్పలరాజుపై కేసు నమోదు చేసిన పోలీసులు

**విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు :** వైసీపీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కేసు నమోదు అయింది. గతంలో ఏపీ సీఎం చంద్రబాబు మానసిక పరిస్థితిపై సీదిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఈ వ్యాఖ్యలు చేయడంతో పాటు ఓ వైద్యుడిగా ఆ విషయాన్ని తాను ధ్రువీకరిస్తున్నానన్నారు. చంద్రబాబును ఆస్పత్రికి పంపి మానసిక పరిస్థితి బాగైన తర్వాతే అసెంబ్లీ అనుమతించాలని చెప్పారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై తాజ్జా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# హరీశ్‌రావు రాజీనామా చేయాలి

## బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** మాజీ మంత్రి హరీష్ రావు పై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు మంచి నాయకుడని, ఆయన ప్రజల మనిషి అని కొనియాడారు. హరీష్ బీజేపీలోకి వస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రావాలని సూచించారు. తాను హరీష్ రావుతో మాట్లాడలేదని, ఆయన వివాద రహితుడని ప్రశంసించారు . బీఆర్ఎస్ పార్టీలో ఆయనొక్కడే మంచి నేత అని చెప్పారు. బీజేపీలో బీఆర్ఎస్ఎల్పీ విలీనం ఒక డ్రామా అని విమర్శించారు.బీజేపీలోకి ఎమ్మెల్యేలు వస్తే రాజీనామా చేయాల్సిందేనని షరతు పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే ఉప ఎన్నికలకు వెళ్లాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యేలు ఏ గుర్తుతో గెలిచి.. ఏ పార్టీలో చేరుతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి వన్ టైం సెటిల్ మెంట్ ఎవరికోసం తీసుకువచ్చారని నిలదీశారు. రేవంత్ ప్రకటనతో కాలేజీ యాజమాన్యాలు తల్లిదండ్రులను వేధిస్తాయని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ భృతి పథకం




**విశాఖపట్నం, తెలం గాణ ముచ్చట్లు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించడా నికి ఏపీ ముఖ్యమంత్రి యువ నేస్తం పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద, అర్హత ఉన్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించబడుతుంది.

**అర్హతలు:** 1. వయసు: 22 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. 2. విద్యార్హతలు: కనీసం ఇంటర్మీడియట్ (12%ష్ట్ర%) లేదా డిప్లొమా లేదా ఎవరైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ. 3. రాష్ట్ర పౌరులు: అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరుడై ఉండాలి. 4. ఇతర మార్గాల్లో ఆదాయం: అభ్యర్థికి ఇతర మార్గాల్లో నెలకు రూ. 10,000 కన్నా ఎక్కువ ఆదాయం లేకుండా ఉండాలి. 5. భూమి పరిమాణం: అభ్యర్థి కుటుంబం పట్టణ ప్రాంతంలో 1500 చదరపు అడుగుల స్థలం లేదా గ్రామీణ ప్రాంతంలో 5 ఎకరాల కంటే తక్కువ వ్యవసాయ భూమి కలిగి ఉండాలి. 6. ప్రభుత్వ ఉద్యోగం లేకుండా ఉండాలి: అభ్యర్థి లేదా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగం లేదా పెన్షన్ పొందేవారు కాకుండా ఉండాలి. 7. ఇతర పథకాలు:అభ్యర్థి మరే ఇతర ప్రభుత్వ నిరుద్యోగ భృతి పథకం నుండి లబ్ధిపొంద కూడదు. అవసరమైన డాక్యుమెంట్స్: 1. ఆధార్ కార్డు:గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్. 2. ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్:ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా లేదా డిగ్రీ సర్టిఫికేట్స్. 3. అడ్రస్ ప్రూఫ్:రేషన్ కార్డు, ఓటర్ %×ణ%, లేదా ఏదైనా ప్రభుత్వం జారీ చేసిన చిరునామా ప్రూఫ్. 4. బ్యాంక్ ఖాతా వివరాలు: బ్యాంక్ పాస్‌బుక్ కాపీ. 5. బీ.పి.ఎల్. (బ్లో పావర్టీ లైన్) రేషన్ కార్డు:కుటుంబ ఆదాయ సమాచారం.

**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్:**

1. అధికారిక వెబ్‌సైట్ సందర్శించండి:AP Yuva Nestham] (https://yuvanestham.ap.gov.in) వెబ్‌సైట్. 2. నమోదు ఫారం భర్తీ:మీ వ్యక్తిగత వివరాలు, విద్యార్హతలు, మరియు ఇతర సమాచారాన్ని నమోదు చేయండి. 3. డాక్యుమెంట్స్ అప్లోడ్:అవసరమైన డాక్యుమెంట్స్‌ను స్కాన్ చేసి అప్లోడ్ చేయండి. 4. సబ్మిట్ చేయడం:ఫరం పూర్తి చేయాక, సబ్మిట్ చేయండి. 5. ఆధార సమాచారము:రిజిస్ట్రేషన్ కంప్లీట్ అయిన తర్వాత, మీరు అందుకున్న రిసిప్ట్ మరియు అప్లికేషన్ %×ణ%ని భద్రం చేసుకోండి.

**ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్:** 1. గ్రామ/వార్డు సచివాలయం సందర్శన:మీకు దగ్గరలోని గ్రామ లేదా వార్డు సచివాలయానికి వెళ్ళండి. 2. ఫారం పొందడం:కార్యాలయంలో నిరుద్యోగ భృతి రిజిస్ట్రేషన్ ఫారం పొందండి. 3. ఫారం నింపడం:అన్ని అవసరమైన వివరాలు మరియు డాక్యుమెంట్స్ సమర్పించండి. 4. సబ్మిట్ చేయడం:ఫారం మరియు డాక్యుమెంట్స్‌ను కార్యాలయంలో సబ్మిట్ చేయండి. 5. రిసిప్ట్ పొందడం:అప్లికేషన్ సబ్మిట్ చేసిన తర్వాత, 6.రిసిప్ట్ మరియు అప్లికేషన్ ఐడి ని పొందండి. 1. డాక్యుమెంట్స్ వెరిఫికేషన్: అందించిన డాక్యుమెంట్స్‌ను అధికారులు వెరిఫై చేస్తారు. 2. అర్హత తనిఖీ చేసి అర్హత యొక్క అన్ని ప్రమాణాలు పరిగణలోకి తీసుకొని తనిఖీ చేయబడతాయి.

**భృతి పొందడం:**

1. సక్సెస్‌ఫుల్ వెరిఫికేషన్: వెరిఫికేషన్ విజయవంతమైన తర్వాత, ప్రతీ నెల మీ బ్యాంక్ ఖాతాలో భృతి జమ చేయబడుతుంది.

**గమనిక:**

అప్లికేషన్ రిజెక్ట్ అయితే, అప్లికెంట్ అందించిన డాక్యుమెంట్స్ మరియు సమాచారాన్ని పునః సమీక్షించవచ్చు. అప్లికేషన్ స్టేటస్ చెక్: మీ అప్లికేషన్ స్టేటస్‌ను వెబ్‌సైట్ ద్వారా లేదా సచివాలయంలో చెక్ చేసుకోవచ్చు. హెల్ప్‌లైన్: ఏవైనా సమస్యలు లేదా సందేహాలు ఉన్నప్పుడు, ప్రభుత్వం అందించిన హెల్ప్‌లైన్ నంబర్ లేదా సపోర్ట్ ఈమెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com